మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# కక్షిదారులకు సత్వర న్యాయం అందాలి

- రాజ్యాంగ హక్కులు రక్షించాలి
- రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్
- నూతన కోర్టు భవన సముదాయం నిర్మాణానికి భూమి పూజ


నూతన కోర్టు భవన సముదాయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు27 ప్రభాతవార్త:** కక్షిదారులకు సత్వర న్యాయం అందాలని, రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని న్యాయవాదులు,న్యాయ మూర్తులను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, మహబూబ్‌నగర్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రూ. 81 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన కోర్టు భవన సముదాయంకు ఆయన హైకోర్ట్ న్యాయ మూర్తులు జస్టిస్ కె.లక్ష్మణ్,జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి, జస్టిస్ టి.మాధవి, జస్టిస్ నందికొండ నర్సింగరావు లతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కోర్టు భవనం 2 ఎకరాల 5 గుంటల స్థలంలో సరిపోని విధంగా ఉందని, నూతన కోర్టు భవన సముదాయం విశాలంగానిర్మించాలని ప్రభుత్వం 14 నవంబర్ 2024లో ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. 10 ఎకరాల5 గుంటల స్థలంలో జిల్లా కేంద్రంలో పాలమూరు యూనివర్సిటీకి దగ్గర బండమీదిపల్లిలో రూ.81 కోట్లతో స్టిల్ట్‌తో కలిపి జా+3 10+2 కోర్టుల భవనం నేడు( శనివారం)శంకుస్థాపన చేసుకుంటున్నట్లు తెలిపారు.ఈ భవనం ను 24 నెలల కాలంలో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాకు భౌగోళికంగా,పరిపాలన పరంగా ప్రాముఖ్యత ఉందని, వ్యవసాయం జీవనోపాధిగా, పట్టణీకరణతో అభివృద్ధి చెందుతున్న జిల్లా అని పేర్కొన్నారు. నూతన కోర్టు భవన సముదాయంతోకోర్టుకు వచ్చే కక్షిదారులకు సత్వర న్యాయం లభించాలని, ఈ దిశగా న్యాయవాదులు, న్యాయ మూర్తులు సమర్ధవంతంగా పని చేయాలని అన్నారు. 30 నవంబర్ 2025 నాటికి మహబూబ్‌నగర్‌లో 18446 కేసులు పెండింగ్ లో నున్నట్లు తెలిపారు.మౌలిక సదుపాయాలు కల్పనతో కోర్టులు పెండింగ్ కేసులు తగ్గించే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని అన్నారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 16, జడ్చర్లలో 3 కోర్టులు 19 కోర్టులు ఉన్నాయని తెలిపారు.జిల్లాలో 293 మంది సిబ్బందికి గాను 252 మంది ఉన్నట్టు వెల్లడించారు.జిల్లాలో 504 మంది అడ్వకేట్‌లు ఉండగా,35 మంది మహిళా అడ్వకేట్‌లు ప్రాక్టీస్ చేస్తున్నారని తెలిపారు. జిల్లాను కలెక్టర్,ఎస్.పి.,జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మహిళలు కావడం గొప్ప విషయమని తెలిపారు. హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ నూతన కోర్టు భవన సముదాయం శంకుస్థాపన చేసుకోవడం కక్షిదారులు,న్యాయవాదుల చిరకాల కోరిక నెరవేరిన సందర్భంగా వర్ణించారు.పాలమూరు జిల్లా అసలు పేరు రుక్మాపూర్ అని, 1890లో మహబూబ్‌నగర్‌గా మారిందని తెలిపారు.పాలమూరులో భూముల రేట్లు పెరిగాయి.ఒకప్పటి కరవు జిల్లా అబివృద్ధి లో ముందుకు వెళ్తుందని అన్నారు. జిల్లా ప్రజలు ప్రేమ గలవారని అన్నారు. కోర్టులలో పెండింగ్ కేసులు కేవలం న్యాయ అధికారులు, న్యాయవాదులదే బాధ్యత కాదని ,అందరికి బాధ్యత ఉందని అన్నారు.హై కోర్ట్ లో 27 నుండి 42 కు న్యాయ మూర్తులు పెరిగి నప్పటికీ 2,33,000 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. జిల్లా కోర్టు 18,446 కేసులు పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. అమెరికాలో 97 శాతం కేసులు ట్రయల్ కు వెళ్లవని, అప్పీలేట్ కోర్ట్ కు వెళ్ళే కేసులు కేవలం ఒక శాతం మాత్రమేనని తెలిపారు. ప్రీ బార్గైన్ చేస్తారని తెలిపారు.మధ్యవర్తిత్వం ద్వారా కేసులు తగ్గించుకోవాలి.న్యాయవాదులు కమ్యూనిటీ పెద్దలకు మధ్యవర్తిత్వం శిక్షణ నిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశ పూర్తి చేసినట్లు, రెండవ,మూడవ దశ పూర్తి చేయాలని అన్నారు.కేసులు పెండింగ్ సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంటే ప్రజలు వ్యవస్థ పై విశ్వాసం కోల్పోతారని తెలిపారు. ఇటీవల జూనియర్ సివిల్ జడ్జి లకు 150 మందికి నియామకం కు నోటిఫికేషన్ వేస్తే 49 మంది మాత్రమే ఎంపిక అయ్యారని తెలిపారు. జూనియర్‌లు సీనియర్ లను గౌరవించాలి పని నేర్చుకోవాలని అన్నారు. జిల్లా నుండి జూనియర్ సివిల్ జడ్జిలు కనీసం 25 మంది ఎంపిక కావాలని తెలిపారు రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ బి.విజయ్ సేన్ రెడ్డి మాట్లాడుతూ కేసుల సంఖ్య పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయని,భూ తగాదాలు ఉదాహరణగా పేర్కొన్నారు. గతంలో కోర్టుకు కు వెళ్లాలంటే ఆలోచించే వారని,నేడు కోర్ట్‌కు వెళితే పరిష్కారం లభిస్తుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, లీగల్ ఎయిడ్,లోక్ అదాలత్‌లు వంటి సంస్థలు కారణమని అన్నారు. సమాజానికి లాయర్‌లు ముఖ్యమని,కుటుంబ,రాజకీయ,తగాదాలకు న్యాయవాదులు సలహా ఇస్తారని,జడ్జికి, కక్షిదారునికి న్యాయవాది సంధానకర్తగా ఉంటారని అన్నారు.సాంకేతిక పరిజ్ఞానం మౌలిక వసతుల కల్పనలో స్వీకరించాలని అన్నారుపేరు,ఆస్తులు సంపాదించారని,వచ్చే తరం కు సరైన గైడెన్స్ ఇవ్వడం లో వెనకబడి ఉన్నామని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. జస్టిస్ టి.మాధవి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా నా పుట్టినిల్లు,మెట్టినిల్లు అని తెలిపారు.జిల్లా ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉన్న జిల్లా పాలలాంటి మనస్సు –మిగతా4లో..



రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్‌కు మెమెంటో అందజేస్తున్న దృశ్యం

## గ్రామాల్లో

# కొత్త సర్పంచులకు సమస్యల స్వాగతాలు

- కొన్ని చోట్ల డ్రైనేజీ సమస్యలు
- కొన్ని గ్రామాల్లో ఇరుకురోడ్ల సమస్యలు
- ఫించన్లు, ఇళ్ల కోరికలతో నూతన సర్పంచులకు విరివిగా వినతులు




**భూత్పూర్,డిసెంబర్ 27,ప్రభాతవార్త:** ఏడాది కాలంగా గ్రామ పంచాయతీలలో సర్పంచులు,వార్డు సభ్యులు లేకపోవడంతో ఆయాగ్రామాల్లో సమస్యలు తిష్టవేశాయి. ముఖ్యంగా గ్రామాల్లో ఇరుకు రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థలతో ఇక్కట్లు,మరికొన్ని గ్రామాల్లో ఫించన్లు,ఇళ్ల కోరికలతో నూతన సర్పంచులు ఆయా వార్డులలో ప్రజలు స్వాగతం పలుకుతున్నారు.పంచాయతీలలో చేసిన పనులకు బిల్లులు పూర్తి స్థాయిలో రాకపోవడంతో పనులు ఎక్కడి కక్కడే నిలిచి,స్తంభించి అభివృద్ధికి అడ్డంకులుగా మారడంతో గ్రామ పంచాయతీలలో కొంగ్రొత్త ఆలోచనలు, పథకాలతో నూత నోత్సాహంతో సర్పంచులు,వార్డు సభ్యులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన గ్రామాల్లో సమస్యలు వీరికి ఓ సవాల్‌గా మారాయని చెప్పవచ్చు. ముఖ్యంగా మహిళల ఫించన్లు,రేషన్‌కార్డులు,ఇళ్ల డిమాండ్లే ప్రధానంగా గ్రామాల్లో పదవీ బాధ్యతలు చేపట్టిన సర్పంచులు,వార్డు సభ్యులకు నూతన కార్యవర్ధానికి తలనొప్పిగా మారినట్లు ఆయా గ్రామ పంచాయతీల్లో తమ కుర్చీల్లో ఆశీన్సులైన నూతన సర్పంచులు,వార్డు మెంబర్లు పేర్కొంటున్నారు. భూత్పూర్ మండలంలోని 19గ్రామపంచాయతీలు,174 మంది వార్డు సభ్యుల పదవులకుగాను 44వార్డులు,ఐదు గ్రామ పంచాయతీలు(ఏవీఆర్‌కాలనీ–భట్టుపల్లి తండా, పెద్దతండా,తాటికొండ,చౌలతండా,భట్టుపల్లి) ఏకగ్రీవం అయ్యాయి.ఈ ఐదు ఏకగ్రీవ గ్రామ పంచాయతీల సర్పంచులు అధికార పార్టీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులే కావడం విశేషం.మిగిలిన 14 గ్రామపంచాయతీలు, 130 వార్డులకు భూత్పూర్ మండలంలో మూడో విడతగా ఎన్నికలు నిర్వహించారు.వీటిలో ఏడు గ్రామ పంచాయతీల సర్పంచులు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులుకాగా, మరో ఏడుగురు సర్పంచులు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులువిజయం సాధించారు.దీంతో ఐదు ఏకగ్రీవాలతో అధికారపార్టీ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచుల సంఖ్య 12కు చేరింది.బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచుల సంఖ్యఏడు మాత్రమే ఉంది.గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు సభ్యులు ఆయాగ్రామ పంచాయతీలలో ఈ నెల 22న పదవీ బాధ్యతలు చేపట్టారు.

# సామాజిక న్యాయమే కాంగ్రెస్ ఎజెండా

- ◆ పాత కమిటీ అధ్యక్షుల పదవీకాలం ముగుస్తోంది
- ◆ జనవరి మొదటి వారంలో కొత్త వాళ్లని నియమిస్తాం
- ◆ పదేళ్లు కష్టపడ్డ కార్యకర్తకు న్యాయం చేస్తాం
- ◆ రాష్ట్ర మత్స కార్పొరేషన్ చైర్మన్, వనపర్తి జిల్లా అబ్జర్వర్ మెట్టు సాయి కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మత్స కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్

**వనపర్తి, డిసెంబరు 27 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కోసం గడిచిన పదేళ్లుగా పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తూ... గత ప్రభుత్వ హయాంలో అక్రమ కేసులు ఎదుర్కొని, అనేక హింసలకు గురికాబడిన కార్యకర్తలకు ఊరట కలుగుతుందన్నారు. పార్టీ జెండాను నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు 90 శాతం న్యాయం చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర మత్స కార్పొరేషన్ చైర్మన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ అబ్జర్వర్ మెట్టు సాయికుమార్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో నియమించిన కాంగ్రెస్ పార్టీ కమిటీలు ( గ్రామ,మండల, పట్టణ స్థాయిలో ఉన్న అధ్యక్షులను) ఎస్సీ, బీసీ, మైనార్టీ, వికలాంగుల, కార్మిక, వ్యవసాయ పలు కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు పదవీకాలం దగ్గర పడడంతో వారి పదవులు రద్దవుతున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని మంత్రుల, ఎమ్మెల్యేల, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల సమక్షంలో వారి పదవుల స్థానంలో జనవరి మొదటి వారంలో ప్రజల కోసం పనిచేసే కార్యకర్తలను ఎన్నుకొని వారికి పదవులు ఇస్తామన్నారు. పదవులు కొన్నే ఉంటాయి.. ఆశించే వాళ్ళు చాలే ఉంటారని , నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకు ఎల్లప్పుడు వారి స్థానం పదిలంగా ఉంటుందన్నారు. చాలా మటుకు కాంగ్రెస్ పార్టీలో పైరవీల వ్యవస్థ ఉండదన్నారు. క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఎవరైనా కాంగ్రెస్ అధిష్టానం –మిగతా4లో..

# కన్నుల పండుగగా శ్రీశ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణం

**నాగర్‌కర్నూల్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ పట్టణంలోని రామ్ నగర్ కాలనీలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ సరిత రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ముఖ్య అతిథులు పాల్గొన్నారు. తెలంగాణలోనే మొదటి సారిగా యాదాద్రి ఆలయం తర్వాత అంత వైభవంగా నాగర్ కర్నూల్ పట్టణంలో స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరిగింది. కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఎమ్మెల్యే దంపతులు డా. కూచుకుళ్ల సరిత రాజేష్‌రెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా చూడాలని స్వామి వారిని కోరుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా ఉత్సవ కమిటీ తీసుకున్న చర్యలను ఎమ్మెల్యే అభినందించారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు ,సర్పంచ్ తుకారాంరెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ దొడ్ల ఈశ్వర్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్స్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.


స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి

# విద్యార్థులు విద్యాతోపాటు క్రీడా రంగంలో రాణించాలి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ముగిసిన విభాగ్ స్థాయి ఖేల్ కూద్ పోటీలు


విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబరు 27 ప్రభాతవార్త :** పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ ఈనెల 26,27 తేదీ లలో నిర్వహించిన విభాగ్ స్థాయి ఖేల్ కూద్ పోటీలు ఘనంగా శనివారం ముగిసాయి. ఈ ముగింపు, బహుమతులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పాలమూరు విద్యా పీఠం విభగ్‌పరముక్ మద్ది ఆనంత రెడ్డి హాజరయ్యారు. వీరికి పాఠశాల నిర్వాహకులు, విద్యార్థులు మేళ తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి, ముఖ్య వ్యక్తులు మద్ది ఆనంత రెడ్డిలు మాట్లాడుతూ జాతీయ భావాలు కలిగిన పాఠశాలలో బోధన, క్రీడలు క్రమశిక్షణ, మనిషికి ఏకాగ్రత సిద్ధిస్తుంది అన్నారు.మన సంస్కృతి సాంప్రదాయాలు మన హిందూ సాంప్రదాయం తల్లి తండ్రులు, గురువులు గురించి బోధించే ఏకైక విద్యా సంస్థలు పాఠశాలలు కేవలం శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో చదివే విద్యార్థులు నేర్పడం ఎంతో గొప్ప విషయంఅని అన్నారు. సరస్వతీ విద్యా పీఠం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు బోధన, ఆంగ్లం బోధన జరుగుతుంది అని విద్యార్థులు విద్యా తోపాటు క్రీడా రంగంలో రాణించాలని పాఠశాలకు,మీ తల్లి తండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలనికోరారు. క్రమ శిక్షణ కలిగినవిద్యా నేర్పడం జరుగుతుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ విద్యా రంగం కోసం ప్రత్యేక దృష్టి పెట్టారని విద్యా తోనే అభివృద్ధి అని ఆయన అన్నారు.అనంతరం ప్రథమ,ద్వితీయ బహుమతులు విద్యార్థులకు పంపిణీ చేశారు. క్రీడల్లో 650 విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, బండెల రామచంద్రారెడ్డి,లక్ష్మారెడ్డి ,కండే కృష్ణ మోహన్, ఎన్‌ఆర్ శ్రీధర్, ప్రబంధకారని సభ్యులు, ఆచార్యులు, మాతాజీలు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయండి

అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్


చత్తీస్‌గఢ్ కాంగ్రెస్ నాయకులతో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

**అలంపూర్ డిసెంబర్ 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్లి ప్రజలలో కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను తెలియజేయాలని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి, చత్తీస్‌గఢ్ రాష్ట్ర ఇన్చార్జి సంపత్ కుమార్ అన్నారు. శనివారం రోజుఢిల్లీలో చత్తీస్‌గఢ్ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ మరియు కర్ణాటక మరియు వివిధ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని అలాగే చత్తీస్‌గఢ్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని చత్తీస్‌గఢ్‌లో బలోపేతం చేసి ప్రజల ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని –మిగతా4లో..

# పర్యాటక రంగ అభివృద్ధే లక్ష్యం

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి


కోయిల్‌సాగర్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**దేవరకద్ర,డిసెంబరు27 ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పర్యాటక ప్రాంతాల అభివృద్ధిని విస్మరించిందని ఆరోపించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, ప్రణాళికలు రూపొందించామన్నారు. కోయిల్ సాగర్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం 9కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిందన్నారు. అనంతరం టూరిజం అధికారులు, ఆర్కిటెక్చర్ల అధికారులతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పర్యటించారు.ఈ కార్యక్రమంలో దేవరకద్రమండల అధ్యక్షులు అంజిల్‌రెడ్డి, దేవరకద్ర మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేను పెన్షనర్ బిడ్డనే.. ఎమ్మెల్యే బండ్ల భావోద్వేగం

- విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి భరోసా
- హెల్త్ కార్డుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా
- పెన్షనర్లకు అండగా ఉంటానన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



4 సత్యమ్మ సన్మానిస్తున్న ఎమ్మెల్యే

# తెలంగాణ నీటి వాటాపై స్పష్టత లేని రేవంత్ సర్కార్

- గురువు చంద్రబాబును సంతృప్తి పరుస్తున్న రేవంత్ రెడ్డి
- నల్లమట్టి కోసం సేకరించిన 900 ఎకరాలు తిరిగి రైతులకు అప్పగించాలి
- పాలమూరు రంగారెడ్డిని 45 టీఎంసీలకు కుదించడం అన్యాయం
- తెలంగాణ వనరులను కాపాడాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత


మాట్లాడుతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు27 ప్రభాతవార్త:** ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఇష్టానుసారంగా ప్రాజెక్టులను అనుమతులు లేకుండా నిర్మిస్తున్న పట్టించుకోవడంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా శనివారం నాగర్ కర్నూల్ జిల్లాలో కల్వకుంట్ల కవిత బృందం పర్యటించారు.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మాణంలో ఉన్న వట్టెం ఎత్తిపోతల పథకాన్ని కుమ్మెర వద్ద గల పంప్ హౌస్‌ను ఆమె పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆంధ్ర తాజాగా నల్లమల రిజర్వాయర్‌ను నిర్మిస్తుందని ఆ ప్రాజెక్ట పూర్తి అయితే తెలంగాణకు నీటి కొరత ఏర్పడుతుందన్నారు. ప్రాజెక్టులను ముందే ఆపకపోతే భవిష్యత్తులో కేంద్రం పూర్తయిన ప్రాజెక్టులకు నీటిని ఇవ్వడానికి అంగీకరిస్తుందని తద్వారా తెలంగాణకు నష్టం జరుగుతుందని ఆమె అన్నారు. చంద్రబాబు నాయుడును సంతృప్తి పరచడంలో భాగంగా రేవంత్ రెడ్డి తెలంగాణకు నష్టం జరిగే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆమె తీవ్రంగా విమర్శించారు. తెలంగాణకు రావలసిన నీటి వాటిపై రేవంత్‌రెడ్డి సర్కార్ అవగాహన లేని విధంగా వ్యవహరిస్తుందన్నారు. నల్లమల్ల ముద్దుబిడ్డను అని గొప్పగా చెప్పుకుంటూ పాలమూరు తన సొంత జిల్లా అంటున్న సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్లలోపాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టులో తట్టెడు మట్టి కూడా తీయలేదని కవిత తీవ్ర స్థాయిలో విమర్శించారు. గత పాలకులు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయకుండా పూర్తిస్థాయి అనుమతులు లేకుండా పనులు సాగిస్తే సొంత జిల్లా కు చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయడానికి ముందుకు రాకపోవడం లేదని ఆమె విమర్శించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దేశంలోనే విస్తీర్ణంలో నెంబర్ వన్ స్థానంలో ఉందని 30 లక్షల ఎకరాల భూమి ఉన్న జిల్లాలో కేవలం 6 లక్షల 50 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించడం తగదన్నారు. జీవనది అయిన కృష్ణా నది నుంచి అదే విధంగా దుందుభి నది నుంచి నీటిని వినియోగించుకొని 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే వీలు ఉన్న పాలకులకు పట్టకపోవడం పట్ల ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.కోస్గి సభలో రూ.4300 కోట్లు ఇచ్చానన్న సీఎం వ్యాఖ్యలపై కవిత మాట్లాడుతూ డబ్బులు ఇచ్చుంటే –మిగతా4లో..

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



**మల్దకల్ డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి దైవనామ స్మరణ ఎల్లప్పుడూ ఉంటేనే వారి జీవనం సాఫీగా ఉంటుందని దైవచింతనలేని మానవునికి ఆందోళనలు మానసిక ప్రశాంతత లేకపోవడం జరుగుతుందని నైమిశారణ్య శ్రీ వారాహి పీఠాధిపతులు హిందూ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి అన్నారు. శనివారం ఆది శిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ ్మ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు శ్రీ వేంకటేశ్వర తత్వాన్ని గురించి వివరించారు. ప్రతిరోజు నిత్య కర్మలలో పూజాదికాలు దైవ నామ స్మరణ అలవాటుగా చేసుకోవాలని అప్పుడే వారి జీవనం మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. అనంతరం ఈవో సత్య చంద్రారెడ్డి స్వామీజీకి సన్మానించారు.పట్వారి అరవిందరావు స్వామివారి శేష సమర్పించారు. ఈ కార్యక్రమంలో అర్చ కులు మధుసూదనాచార్య, రవి, చంద్రశేఖర రావు మధుసూదన్ రెడ్డి పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి బాబురావు వెంకోబరావు నరేందర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చైతన్యాన్ని ఏది ఆపలేదు



దొడ్ల కవిత, గోపల్దిన్నె సర్పంచ్ (ఫైల్)

**వీపనగండ్ల డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థుల విషయంలో ఒక్కొక్కరిని ఆరాధిస్తుంటే ప్రజలు తలుచుకుంటే ఎంతటి వారినైనా కిందికి దించే శక్తి వారికి ఉంటుందని నిరూపించిన ఘనత గోపల్దిన్నె గ్రామ ప్రజలకు దక్కింది. ఆ గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో ప్రజల సమస్యలకు కిలోదకాలు పెట్టి స్వప్రయోజనాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చినటువంటి వారు ఉన్నారని ఆ గ్రామ ప్రజలు తెలిపారు. అయితే గ్రామపంచాయతీ ఎన్నికలు మొదలైనప్పటి నుండి సిపిఎం అభ్యర్థిగా బరిలోకి దిగాలని ఆపార్టీ మండల కార్యదర్శి దొడ్ల బాల్‌రెడ్డి నిర్ణయించుకొని గ్రామంలో ఉన్న అనేకమంది కింది వర్గాల వారిని కలుసుకొని వారి మనలను పొంది ఒక ధనిక వర్గానికి చెందిన వ్యక్తిని సర్పంచ్ ఎన్నికలలో ఓటమిపాలు చేయడం గొప్ప విశేషం అంతేకాక ఆ గ్రామంలోని ఓటర్లు అంతా ఒక్కటై సిపిఎం అభ్యర్థి దొడ్ల కవితను గెలిపించుకోవడం విశేషం ఒక ప్రభుత్వ ఉద్యోగస్తుడు తమ ఇంట్లో ఓటర్లను పిలిపించుకొని డబ్బులు పంచిపెట్టిన ఆ డబ్బులు తీసుకొని సిపిఎం అభ్యర్థికి ఓటు వేయడం విశేషం ప్రతి వర్గానికి సంబంధించినటువంటి ప్రజలు మీకు మా దీవెనలు ఉంటాయని హారతులు పట్టి మరీ ఓట్లు వేయడం చూస్తే ప్రజలు తలుచుకుంటే ఎంతటి వారైనా సరే ఓడించడానికి సిద్ధంగా ఉంటారని తెలుస్తోంది. ఈ సందర్భంగా సర్పంచ్ దొడ్ల కవితతో మాట్లాడగా గోపాల్దిన్నె గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్‌గా తనను గెలిపించినటువంటి ప్రతి ఒక్కరికి ఆమె ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారంతో కృషి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. గ్రామంలో ఉన్న మొరిగినీటి కాలువలు గాని డ్రైనేజీ వ్యవస్థను పరిశుద్ధత పాటించడము తదితర సమస్యలపై పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలియజేశారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కోసం ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారం కూడా తీసుకోవడం జరుగుతుందని గ్రామ పెద్దలు అభివృద్ధి కోసం సహకరించాలని ఆమె కోరారు.

## ఆలయాలను దర్శించుకున్న ఐఅండ్‌పిఆర్ అధికారి



స్వామివారి ఆలయంలో పూజలు చేస్తున్న అధికారి

**అలంపూర్ డిసెంబర్28, ప్రభతవార్త :** ఐదవ శక్తిపీఠం అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాలను శనివారం ఉదయం ఐ అండ్ పిఆర్ అధికారి బి.గోవర్ధన్ సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు అమ్మవారి దర్శనానికి వచ్చిన సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ప ర్మేషన్ ఇంజనీర్ బి.గోవర్ధన్ వారికుటుంబ సభ్యులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని, జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చనలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జోగులాంబ బాలబ్రహ్మేశ్వర దేవాలయం అర్చకులు ఆనంద శర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కంపతారు చెట్లను తొలగించిన సర్పంచ్

**వీపనగండ్ల డిసెంబర్ 27, ప్రభాతవార్త:** మండలంలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ పల్స జయంతి ఆధ్వర్యంలో కంపతారు చెట్లను తొలగింపుకు శ్రీకారం చుట్టారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ప్రజలకు ఇబ్బందికరంగా మారినటువంటి కంపతారు చెట్లు, బావి గుంత ను జెసిబి మిషన్ పూడ్చివేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. శనివారం నాడు ఈ కార్యక్రమం చేపట్టడంతో పాటు ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడవలసినటువంటి బాధ్యత ఉందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ నాయకులు వేణుమాధవరెడ్డి తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగిందని ఆమె తెలిపారు.

## 72వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు



**ఉప్పునుంతల, డిసెంబరు 27 ప్రభాతవార్త :** 79 వ రాష్ట్ర స్థాయి కబడ్డీ సీనియర్స్ విభాగంలో మహిళలు, పురుషుల ఛాంపియన్ షిప్స్ లో ఈనెల 25 నుంచి జరిగిన పోటీలలో మండలంలోని వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కబడ్డీ సీనియర్ విభాగంలో పోటీల్లో పాల్గొన్నట్లు అ పాఠశాల హెచ్ఎం ఆంజనేయులు, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్‌లు తెలిపారు. 72వ రాష్ట్రస్థాయి కబడ్డీ సీనియర్స్ పోటీల్లో తమ పాఠశాలకు నందిని పాల్గొనడం పట్ల ఆ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, యువజన సంఘం సభ్యులు, యువకులు విద్యార్థిని నందిని ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ సైక్లింగ్ రోడ్ స్పీడ్ పోటీలు

ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్ రాజ్

**మక్తల్ టౌన్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ నిర్వహణ కార్యదర్శి ఉషారాణి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా ఎస్‌జిఎఫ్ కార్యదర్శి జి. శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం రిటైర్డ్ పిఈటి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు మక్తల్ ఎల్లమ్మ కుంట కొత్త గార్లపల్లి రోడ్డులో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14, 17 బాల బాలికలకు (బాలికలకు 5 కిలోమీటర్లు, బాలురకు 10 కిలోమీటర్లు) సైక్లింగ్ రోడ్ స్పీడ్ పోటీలకు ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్‌రాజ్ పురోహిత్, ప్రధానకార్యదర్శి బి.గోపాలం జెండా ఊపి సైకిల్ పోటీలను ప్రారంభించారు. ఈసైకిల్‌పోటీలలో నారాయణపేట, మహబూబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల బాల బాలికలు 130 మంది పాల్గొన్నారు బి.గోపాలం తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారిని ఈనెల 28 నుండి 30 వరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు పంపుతామని బి.గోపాలంతెలిపారు. ఈపోటీలలో జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి, పిడి, పిఈటిలు, విష్ణువర్ధన్, మీనాకుమారి, రేణుక, స్వరూప, శ్రీవాణి, అవంతి ,మంజుల, పూజ, జానకిరామ్, మల్లేష్, గిరి, మెడికల్‌సిబ్బంది డాక్టర్ వినోద్‌కుమార్, నాగమ్మ, అరుణ, జయసుధ, పద్మ పాల్గొన్నారు.



సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

● విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం ● వెల్టూర్ సర్పంచ్ చింతోజు వెంకటేష్

**ఉప్పునుంతల, డిసెంబరు 27 ప్రభాతవార్త :** ప్రాథమిక దశ నుంచే విద్యార్థులు అధిరోహించాలని, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దామని వెల్టూరు సర్పంచ్ చింతోజు వెంకటేష్ సూచించారు. శనివారం మండలంలోని వెల్టూరు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నాలుగో తరగతి విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్షకు సంబంధించిన పుస్తక సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా నిత్యం పాఠశాలకు హాజరు కావాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతోజు వెంకటేష్‌తో పాటు ఉప సర్పంచ్ ఉప్పరి మల్లేష్, ఆ పాఠశాల ఉపాధ్యాయులు కపిలవాయి విష్ణుమూర్తి, మల్లికార్జున్, స్థానిక బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కూచుకుళ్ల పద్మనాభ రెడ్డి, వార్డు సభ్యులు పుట్ట మల్లయ్య, నాగార్జున, నాగరాజు, బాలరాజు, రాజు, కృష్ణ, సమ్మద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న సర్పంచ్ వెంకటేష్

**ఘనంగా సన్మానం:** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచిగా గెలుపొంది శనివారం మొట్టమొదటి సారిగా పాఠశాలకు రావడంతో పాఠశాల ఉపాధ్యాయులు కపిలవాయి విష్ణుమూర్తి, మల్లికార్జున్ లు సర్పంచ్ చింతోజు వెంకటేష్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేద్దాం

● జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్యారా లీగల్ వాలంటరీ సావిత్రమ్మ

**మక్తల్ టౌన్, డిసెంబరు 27 ప్రభాతవార్త :** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్యారా లీగల్ వాలంటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంస్థ అధికారి సావిత్రమ్మ అన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ మండల పరిధిలోని సంగం బండ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు బాల్య వివాహాల, ఎన్విరాన్‌మెంట్ లీగల్ లీట్రేసీ పై వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహానికి చట్టబద్ధమైన వయసు అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలని సూచించారు. వయసు రాకముందే పెళ్లి చేసుకోవడం చట్ట విరుద్ధం. సురక్షితం కాదని, ఇది అనేక సమస్య లైన మానసిక, శారీరక ఆరోగ్యం,తమ కలలను సాకారం చేసుకోలేకపోవడం, నిరక్షరాస్యత, నిరుద్యోగం పెరిగిపోవడం లాంటి సమస్యలకు దారి తీయవచ్చునని తెలిపారు. మీరు సమాచారం తెలియజేయాలనుకుంటే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కు ఫోన్ చేయాలన్నారు. నారాయణపేట జిల్లాను బాల్య వివాహరహిత జిల్లాగా మార్చగలమన్నారు. అదే విధంగా రైతులు వరి పొలాల్లో ఉన్న వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వలన పర్యావరణ కాలుష్యంతో పాటు పంట దిగుబడి తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# నట్టల నివారణ మందులతో జీవాలు దృఢంగా ఉంటాయి

● ఉప్పునుంతల పశు వైద్యాధికారి డా. ప్రవీణ్ కుమార్

**ఉప్పునుంతల, డిసెంబరు27 ప్రభాతవార్త:** జీవాలకు నట్టల నివారణ మందులు వేయడం వలన గొర్రెలు, మేకలు దృఢంగా ఉంటాయని ఉప్పునుంతల పశు వైద్యాధికారి డా. ప్రవీణ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ పశు సంవర్ధక శాఖ వారి సారథ్యంలోపశు సంవర్ధకశాఖ ఉప్పునుంతల వారి ఆధ్వర్యంలో మండలంలో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరం విజయ వంతం అయింది. శనివారం మండలంలోని రాయిచేడ్, పిరట్వాన్‌పల్లి, అయ్యవారిపల్లి గ్రామాల్లో సర్పంచులు డిసిసి ప్రధాన కార్య దర్శి, అయ్యవారి పల్లి గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి జీవాలకు నట్టల నివారణమాత్రలు వేసి ప్రారంభించారు. శనివారం ఆయా గ్రామాలలో నిర్వహించిన శిబిరంలో జీవాల పెంపకం దారులు తీసుకొచ్చిన 3198 జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు పశువైద్యాధికారి డా. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి, అయ్య వారి పల్లి సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి, పశువైద్యాధికారి డా. ప్రవీణ్‌కుమార్, జెవిఓ శ్రీను, ఓస్ హాబీబ్, గోపాల మిత్రులు కొట్టే తిరుపతయ్య, అంజయ్య, శ్రీను, అయ్య వారి పల్లి గ్రామానికి చెందిన పర్వతాలు, లక్ష్మారెడ్డి, జీవాల పెంపకం దారులు పాల్గొన్నారు.



అయ్య వారిపల్లిలో జీవాలకు నట్టల నివారణ మాత్రలు వేసి ప్రారంభిస్తున్న సర్పంచ్ జిల్లెల జగత్ రెడ్డి

## గ్రామంలో పర్యటించిన సర్పంచ్

**ఉప్పునుంతల, డిసెంబరు27 ప్రభాతవార్త:** మండలంలోని కంసానిపల్లి గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన సర్పంచు చీమర్ల లలిత శనివారం గ్రామంలోఅన్ని కాలనీలలో పర్యటించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు, పచ్చదనం పరిశుభ్రత తదితర అంశాలపై ఆమెఆరా తీశారు. రెండు సంవత్సరాల కాలంపాటు సర్పంచ్ గ్రామంలో లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు. సమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు తాము కృషి చేస్తామని, గ్రామంలో పారదర్శకంగా పరిపాలన కొనసాగించేందుకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. నూతన సర్పంచుగా ఎన్నికైన చీమర్ల లలిత, వార్డు సభ్యులు గ్రామంలో పర్యటించి సమస్యలపై వాకబు చేయడం పట్ల గ్రామస్తులు ఆమెకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సమస్యలపై సర్పంచు సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని, వీధుల్లో నెలకొన్న సమస్యలను, ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు త్వరితగతిన వచ్చే విధంగా కృషి చేయాలని గ్రామస్తులు సర్పంచుకు ఏకరువు పెట్టుకున్నారు. పంచాయతీ కార్యదర్శి ఉన్నంతకాలం తమ సమస్యలు నేరుగా చెప్పుకోలేకపోయామని, దీంతో చాలా ఇబ్బంది పడవలసి వచ్చిందని గ్రామస్తులు సర్పంచు కు వివరించారు. సమస్యలపై పర్యటించిన సర్పంచ్ చీమర్ల లలితతో పాటు ఉప సర్పంచ్ పోల జితేందర్,మాజీ సర్పంచ్ సీనియర్ న్యాయవాది కర్నే లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి సురేష్, వార్డు సభ్యులు వెల్టూరి వెంకటయ్య, కొట్టే రజిత, మాచర్ల గెల్వమ్మ, బొల్లు సత్యనారాయణ, ఎల్లపాకుల యాదయ్య, కలమండల పుష్పమ్మ, కల మండల రాములు, కల మండల లక్ష్మ య్య, కాంపల్లి లక్ష్మ మ్మ, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



కంసానిపల్లిలో సమస్యలపై వీధుల వెంట పర్యటించిన సర్పంచ్ చీమర్ల లలిత

# భూత్పూర్ మండలంలో జోరుగా వైద్యశిబిరాలు

**భూత్పూర్,డిసెంబర్ 27,ప్రభాతవార్త:** మండల పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశువైద్యాధికారి డాక్టర్ మధుసూధన్ నేతృత్వంలో గొర్రెలు, మేకల్లో వ్యాప్తిచెందే నట్టల నివారణ కోసం విస్తృతంగా శిబిరాలేర్పాటు చేశారు.శనివారం మండలంలోని భూత్పూర్, తాటిపర్తి,తాటికొండలలో గొర్రెలు,మేకలకు వైద్యశిబిరాలేర్పాటు చేసి నట్టల మందును వేశారు.మండలంలోని మూడు గ్రామాల్లో ఆయా గ్రామాలకు చెందిన 37మంది మేకలు,గొర్రెల కాపరులకు చెందిన 12వేల 973గొర్రెలు,165మేకలు మొత్తం 13వేల 138 గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు తాగించినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ మధుసూధన్ తెలిపారు.వైద్యశిబిరాల్లో స్థానికులు,మేకలు,గొర్రెల కాపరులతో పాటు పలు పార్టీల నాయకులు పాల్గొని జీవాలకు నట్టల నివారణ మందులు వేశారు.ఈ కార్యక్రమంలో ఎండి ఫసియొద్దిన్,ఎర్రవాపు నర్సింహులు తదితరులు పాల్గొన్నట్లు డాక్టర్ మధుసూధన్ తెలిపారు.



భూత్పూర్‌లో జీవాలకు నట్టల మందు వేస్తున్న మండల పశువైద్యాధికారి డాక్టర్ మధుసూధన్

# అంబేద్కర్‌నగర్ జ్యోతిబాపూలే విద్యార్థుల ప్రతిభ

● రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన ప్రధానోపాధ్యాయులు

**మక్తల్ టౌన్, డిసెంబరు 27 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలోని బీసీ గురుకుల బాలుర పాఠశాల మక్తల్ న్యూ విదార్థులు ప్రతిభ చాటారు. మహాత్మా జ్యోతీ బాపూలే బీసీ గురుకుల విద్యాలయ సంస్థ హైదరాబాద్ వారిచే రంగారెడ్డి జిల్లాలోని బీసీ గురుకుల పాఠశాల కేశంపేటలో రాష్ట్ర స్థాయి లిటరసీ కల్చరల్ కార్నివాల్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈనెల22 నుండి 24 వరకు జరిగిన పోటీలో అంబేద్కర్ నగర్ మక్తల్ న్యూ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి డిబేట్, ఉపన్యాస పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించారు. అండర్ – 14 విభాగంలో ఉపన్యాస పోటీలో 5వ తరగతి విద్యార్థి పి. పవన్ కుమార్ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి సాధించారు. అండర్ 14 విభాగంలో ఇంగ్లీష్ డిబేట్ పోటీల్లో బూరుగుపల్లి, మక్తల్ న్యూ విదార్థులు జి.శశాంక్, పి జి.సాత్విక్, సాయి చాణక్య 7వ తరగతి విద్యార్థులు పాల్గొని ద్వితీయ బహుమతి సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రాములు తెలిపారు. అదేవిధంగా అండర్ 17 సీనియర్స్ విభాగంలో హిందీ డిబేట్ పోటీలో యం.నంది వర్ధన్ (10వ తరగతి), ఎస్.రామ్ చరణ్ (8వ తరగతి) బి.సుదర్శన్ (8వ తరగతి) పాల్గొని చక్కటి ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి సాధించారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన విదార్థులను పాఠశాల ప్రిన్సిపల్ యం.రాములు, ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించడం జరిగింది.



ప్రతిభ చాటిన విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

## యంనోనీపల్లిలో ప్రజా సమస్యలపై నాయకుల క్షేత్రస్థాయి పర్యటన

**ధన్వాడ, డిసెంబరు27 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలోని యంనోనీపల్లి గ్రామంలో సర్పంచ్ బి. నాగేష్, ఉపసర్పంచ్ ఎన్.సిద్ధప్పలతో పాటు పంచాయతీ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. గ్రామంలోని వీధులు, నివాస ప్రాంతాలను సందర్శిస్తూ ఈ సందర్భంగా తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ తదితర మౌలిక వసతులకు సంబంధించిన, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్న నాయకులు, ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. పెద్ద నర్సింలు, నవాబ్ మియా పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



ప్రవేశ పరీక్ష కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల, డిసెంబర్27, ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలో 2026.27 విద్యా సంవత్సరానికి ఆయా గురుకులాల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి ప్రవేశ పరీక్ష రాసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో ప్రవేశ పరీక్షకు సంబంధించిన కరపత్రాలను గురుకుల విద్యాలయాల అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో అయిదవ తరగతితో పాటు ఆరు నుంచితొమ్మిదవ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లకు ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసేందుకు 2026 జనవరి 21 లోగా ఆన్లైన్లో సంబంధిత వెబ్సైట్లో విద్యార్థుల ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, బోనఫైడ్, ఫోటో, విద్యార్థి సంతకంతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఆయా తరగతుల్లో ప్రవేశాలు పొందేందుకు ఫిబ్రవరి 22న ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలోసాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయకర్త శోభారాణి, ప్రిన్సిపాల్ రామాంజనేయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకతాయిలకు కౌన్సిలింగ్



కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

**మహబూబ్‌నగర్ క్రైమ్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ టౌన్ పరిధిలో షీ టీం సిబ్బంది మహిళలభద్రత, బాలికల రక్షణ, ఈవ్ టీజింగ్ నిరోధక చర్యల్లో భాగంగా విస్తృత తనిఖీలు నిర్వహించారు. డిసెంబర్ నెలలోటౌన్ పరిధిలోని వివిధ పార్కులు, పాఠశాలలు, కళాశాలలు, జనసంచారం ఉన్న ప్రదేశాల్లో సందేహాస్పదంగా తిరుగుతూ అమ్మాయిలను వేధిస్తున్న 18 మంది యువకులను గుర్తించి, వారిని షీ టీం కేంద్రానికి పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఉమెన్ పిఎస్. ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, మైనర్ బాలికలను వేధించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని,ఇటువంటి చర్యలు భవిష్యత్ జీవితం, ఉద్యోగ అవకాశాలు, కుటుంబ గౌరవంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని హెచ్చరించారు.పబ్లిక్ ప్రదేశాల్లో మహిళల భద్రతకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని,యువత తమ ప్రవర్తనలోబాధ్యతాయుతమైన మార్పు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో షీ టీం సభ్యులు ,మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పూర్తి స్థాయిలో పాల్గొన్నారు. మహిళలు బాలికల భద్రతకు భరోసా కల్పించే దిశగా షీ టీం నిత్యం తనిఖీలు, పహారా, అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తుందని జిల్లా పోలీసు శాఖ తెలిపింది.

## మల్రిపల్లి సర్పంచ్‌కి ఘన సన్మానం



మల్రిపల్లి సర్పంచ్ సత్తు భూపాల్ రావును సన్మానిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, డిసెంబరు 27 ప్రభాతవార్త :** మండలంలోని మల్రిపల్లి గ్రామ సర్పంచ్ సత్తు భూపాల్ రావును శనివారం మండలంలోని పెనిమిళ్ళ గ్రామ బిఆర్ఎస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో అల్లే తిరుపతయ్య, రఫీ, కొత్ర విజయ్, శ్రీనులు ఉన్నారు.

## డీజే నిర్వాహకులకు అవగాహన కల్పించిన సీఐ

**వెల్దండ, డిసెంబరు 27 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సర్కిల్ పోలీస్ కార్యాలయంలో సీఐ విష్ణువర్ధన్ రెడ్డి శనివారం పోలీస్ సర్కిల్ పరిధిలోని వెల్దండ వంగూరు చారగొండ మండలాలలోని సౌండ్ బాక్స్ డీజే నిర్వాహకులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూడిసెంబర్ 31వ తేదీ జరుగు పార్టీలలో ప్రజలకుఏమాత్రం ఇబ్బంది కలగకూడదని ఇబ్బందులు కలిగించినట్లయితే చెట్టరీత్య చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కురుమూర్తి ఉన్నారు.

## జిల్లా నెట్‌బాల్ జట్టుకు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం

**ధన్వాడ, డిసెంబరు27 ప్రభాతవార్త:** అమెచూర్ నారాయణపేట నెట్‌బాల్ పురుషుల జట్టు తెలంగాణ రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచి ద్వితీయ స్థానం సాధించింది. ఈ నెల 25 నుంచి 27 వరకు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన 8వ సీనియర్ మహిళా-పురుషుల తెలంగాణ రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలలో నారాయణపేట జిల్లా జట్టు పాల్గొంది. సెమీ ఫైనల్‌లో నల్గొండ జట్టును 20-13 స్కోరుతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో స్థానిక మహబూబాబాద్ జట్టుతో జరిగిన హోరాహోరీ పోటీలో నారాయణపేట జట్టు 20-21 స్వల్ప తేడాతో పరాజయం పాలై రన్నరప్‌గా నిలిచిందని అమెచూర్ నారాయణపేట నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు డా.రామ్మోహన్‌గౌడ్ తెలిపారు.ఈ విజయంపై డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి,కొండాపూర్ గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ రాజారాం హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారుల క్రమశిక్షణ,కఠిన సాధన వల్లే ఈ విజయం సాధ్యమైందని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లోనూ నారాయణపేట జిల్లా జట్టు మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.




విజయం సాధించిన జట్టును అభినందిస్తున్న దృశ్యం

## జెకె ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచ్




జెకె ట్రస్టు క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సర్పంచ్ గీతారాణి

**నవాబుపేట, డిసెంబరు 27 ప్రభాతవార్త :** నూతన సంవత్సర క్యాలెండరును నవాబుపేట సర్పంచ్ గీతారాణి జెకె ట్రస్ట్ డైరెక్టర్లు సుధాకర్‌చారి, నరసింహ చారి, ట్రస్టు సభ్యుల సమక్షంలో 2006 నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. శనివారం నూతన సర్పంచుల సన్మానోత్సవ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులను ఉప సర్పంచ్‌లను వార్డు మెంబర్లను జెకె ట్రస్టు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గీతారాణి మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్ల సహాయ సహకారాలతో తమ తమ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని, ప్రజల సమస్యలుమన సమస్యలుగా భావించివాటిని పరిష్కరించి గ్రామ అభివృద్ధి లో పాలుపంచుకోవాలని సమాజానికి మనం చేసేసేవ వారు గుర్తించి వారు మన వెంట ఉంటారని ఆమె తెలియజేశారు. సన్మానోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గీతారాణితో పాటు జెకె ట్రస్టు సభ్యులు ఉప సర్పంచ్ అజార్‌అలీ, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లతో పాటు నవాబ్‌పేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పిన కారు ప్రమాదంలో యువకుడి మృతి

**నవాబుపేట, డిసెంబరు 27 ప్రభాతవార్త:** మూలమలుపులో అదుపుతప్పి కారు ప్రమాదం జరిగి యువకుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నవాబుపేట మండల పరిధిలోని లోకి లేవు గ్రామానికి చెందిన గంగాధర్ గౌడ్ (35 ) అలియాస్ నాని, అతని స్నేహితుడు జడ్చర్ల నుండి కారులో రాత్రి దాదాపు 11 గంటల సమయంలో మహబూబ్‌నగర్ కు వచ్చే దారిలో మయూరి పార్కు దగ్గర గల జాలి హిల్స్ మూల మలుపులో కారు అదుపుతప్పి పక్కకు దూసుకెళ్లి సిమెంట్ డివైడర్ దిమ్మెను ఢీకొనగా గంగాధర్ గౌడ్ తలకు తీవ్రంగా గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. నానితో పాటు తన స్నేహితుడు కూడా కారులో ఉండటంతో అతనికి కూడా తీవ్ర గాయాలై కాలు విరిగి అపస్మారక స్థితిలో ఉన్నాడు. గమనించిన వాహనదారులు 108కి కాల్ చేయగా జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నాని స్నేహితుడు ప్రస్తుతం ఎస్వీఎస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి విషమంగానే ఉందని డాక్టర్లు చెప్పారు. మండలంలో ఈ మధ్యకాలంలో చాలామంది యువకులు వాహన ప్రమాదాల్లో చనిపోతుండటం గమనార్హం.

## ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు



**మక్తల్ టౌన్ , డిసెంబరు27 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ డా. వినీత్ ఆదేశాల మేరకు మక్తల్ మండల కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. శనివారం నాడు మక్తల్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మక్తల్ పోలీ సులు నరేష్, శ్రీహరి లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకే తికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్‌తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బంగ్లాదేశ్ ఘటనకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న హిందూ సంఘాల నాయకులు

**బిజినపల్లి, డిసెంబరు 27 ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో ఇస్లామిక్ అతివాదుల చేతిలో హిందూ యువకుడు దీపు చంద్రదాస్‌పై మూకదాడి చేసి చంపి, కాల్చేసిన దుర్మార్గానికి వ్యతిరేకంగా పాలెం గ్రామంలో నిరసనగా కొవ్వొత్తులర్యాలీ నిర్వహించారు. హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ అనేక మంది బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించి ఉంటున్నారని, వారిలో ఒక్కరిపైనా దాడి జరగలేదని, కానీ బంగ్లాదేశ్ లో మాత్రం హిందువులపై మూకదాడులు జరుగుతున్నాయని నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దేశ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి, దోషులను శిక్షించాలని, ఈ తరహా ఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ లో హిందువుల రక్షణ కోసం అక్కడి ప్రభుత్వం చర్యలు చేపట్టే వరకూ తమ నిరసనలు కొనసాగుతాయని తేల్చి చెప్పారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని, దేశంలోని హిందువులు, బౌద్ధులు తదితర మైనారిటీలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ బోనాసి రామకృష్ణ, పతాంజలి యోగ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వస్పరి శివుడు, జాకీర్ హుస్సేన్, మాజీ ఎంపిపి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాసులు, రామ్ చందర్, మధుసూదన్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త జీవోతో జర్నలిస్టులకు ఎలాంటి నష్టం లేదు

### టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు కోయిలకొండ నారాయణరెడ్డి



**నారాయణపేట, డిసెంబరు 27 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నూతన అక్రెడిటేషన్ జీవో వృత్తిపరమైన జర్నలిస్టులకుఎలాంటి నష్టం కలిగించేదిగాలేదని టియుడబ్ల్యూజే (ఐజేయు) నారాయణపేట జిల్లా అధ్యక్షుడు కోయిలకొండ నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ జీవోపై కావాలని జరుగుతున్న దుష్ప్రచారాలను జర్నలిస్టులు విశ్వసించవద్దని విజ్ఞప్తి చేశారు. గతంలో అమలులో ఉన్న అక్రెడిటేషన్ జీవోలో ఉర్దూ జర్నలిస్టులు, చిన్న పత్రికలపై వివక్షస్పష్టంగా కనిపించిందని, ఆ జీవోను తెలంగాణ హైకోర్టు కొట్టివేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కోర్టు ఆదేశాల మేరకే నూతన జీవోలో అవసరమైన సవరణలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వంకట్టుబడి ఉందని పేర్కొన్నారు. వృత్తిపరమైన జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలు సమానంగా వర్తిస్తాయని, కొద్దిమందికే లాభమని ప్రచారం చేయడం పూర్తిగా అసత్యమనిస్పష్టం చేశారు. నూతన జీవోపై రాజకీయ ఉద్దేశాలతో కొందరుజర్నలిస్టులను రెచ్చగొట్టి ఆందోళనలకు ప్రేరేపించడం విచారకరమని వ్యాఖ్యానించారు. జర్నలిస్టుల హక్కులు సంక్షేమాన్ని పరిరక్షించే దిశగానే ప్రభుత్వం ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దుష్ప్రచారాలను నమ్మకుండా వాస్తవాలను గుర్తించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**పెద్దమందడి, డిసెంబరు 27 ప్రభాతవార్త :** పెద్దమందడి మండలం మనిగిళ్ళ గ్రామంలో అకాల మరణించిన ముదిరాజ్ జంగం రాములు కుటుంబానికి రూ. 5000లు ఆర్థిక సాయం అందజేసి, వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన స్థానిక కాంగ్రెస్ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మణిగిళ్ల గ్రామ కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తల ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో శివ యాదవ్, మాజీ సర్పంచులు, మాజీ, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, మాజీ వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చైనా మాంజాపై పంజా

- ప్రజల ప్రాణాల రక్షణకే పోలీసుల చర్యలు మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పరిధిలో చైనా మాంజా పై ఆకస్మిక తనిఖీలు, విక్రయిస్తే చర్యలు తప్పవు : సీఐ అప్పయ్య





చైనా మాంజా విక్రయాల నిషేధం సందర్భంగా దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

**మహబూబ్‌నగర్, డిసెంబరు 27 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు శనివారం మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాన్ చౌరస్తా, మార్కెట్ ఏరియా, రామ మందిర్ కూడళ్లలో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఎస్ఐ సీనయ్య, సిబ్బంది కలిసి చైనా మాంజాపై పంజా" అనే నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైనా మాంజా వల్ల ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులు, వాహనదారులు, పక్షులకు ప్రాణాపాయం ఏర్పడుతోందని, గతంలో అనేక ప్రమాదాలు జరిగినట్లు ప్రజలకు వివరించారు. చైనా మాంజా వల్ల గొంతు కోసుకుపోవడం, తీవ్ర గాయాలు కావడంవంటి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేశారు. అనంతరం ఇన్స్పెక్టర్ అప్పయ్య వన్‌టౌన్ పరిధిలో చైనా మాంజా అమ్ముతున్న షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైనా మాంజా అమ్మడం, తయారు చేయడం, నిల్వ ఉంచడం చట్ట విరుద్ధమని, నిబంధనలను ఉల్లంఘించిన షాపు యజమానులు, వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇకపై చైనా మాంజా విక్రయాలు లేదా వినియోగం చేస్తే కేసులు నమోదు చేయడమే కాకుండా, మాంజాను స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ, ప్రజల ప్రాణాల రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని, చైనా మాంజా వల్ల జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు జిల్లావ్యాప్తంగా కఠిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించి చైనామాంజా వినియోగాన్ని పూర్తిగా మానేయాలని, ఎవరైనా చైనా మాంజా అమ్ముతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## వాల్మీకులు రాజకీయాల్లో రాణించాలి

- రాయచూరు రూరల్ ఎమ్మెల్యే బసన్న గౌడ దద్దల్




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బసన్న గౌడ

**గద్వాల డిసెంబర్ 27, ప్రభాతవార్త:** వాల్మీకులు రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నప్పుడే మనహక్కులను సాధించుకోగలమనీ రాయచూరు రూరల్ ఎమ్మెల్యే బసన్నగౌడ్ దద్దల్ అన్నారు. శనివారం గద్వాల పట్టణంలోనీ నల్లకుంట కాలనీలో గల వాల్మీకి భవనంలో కొత్తగా ఎన్నుకోబడిన సర్పంచులకు ఉప సర్పంచులకు వాల్మీకి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్యతిదులుగా రాయచూరు రూరల్ ఎమ్మెల్యే బసనగౌడదద్దల్, మాజీజడ్పీటీసీ బాసు శ్యామల, గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం లాగానే తెలంగాణలో కూడా వాల్మీకి బోయలను ఎస్ టి జాబితాలో చేర్చాలని బసనగౌడ దద్దల్, బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అవసరమైన భవిష్యత్ కార్యాచరణ చేయాలన్నారు. వాల్మీకిలు కేవలం ఒక కులానికే పరిమితం కాకుండా, సమాజ గమనాన్ని మార్చే శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నప్పుడే మన హక్కులను సాధించుకోగలమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లోని వాల్మీకి సోదరుల మధ్య ఉన్న బంధం వెలకట్టలేనిదని, అందరూ ఐక్యంగా ఉండి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.. వాల్మీకి యువత విద్యతోపాటు రాజకీయాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి వాల్మీకి సంఘాలను బలపేతం చేయాల్సిన అవసరం ఉన్నదని, అదేవిధంగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే వరకుకలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాల్మీకి నాయకులు గట్టుతిమ్మప్ప, మధుసూదన్ బాబు, రమేష్ నాయుడు, గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, రామాంజనేయులు, శారద స్కూల్ బాబు నాయుడు, కోటేశ్, జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం నాయకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నూతన గ్రామ పంచాయతీ పాలకులను సన్మానిస్తున్న వాల్మీకి సంఘ నాయకులు

## శ్రీశ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్



స్వామివారిని దర్శించుకుంటున్న రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్



**శ్రీరంగాపూర్, డిసెంబరు 27 ప్రభాతవార్త :** శనివారం వనపర్తి జిల్లాపర్యటనలో భాగంగా రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీ శ్రీ రంగనాయక స్వామి దేవాలయాన్ని టిపిసిసి బీసీ విభాగం ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆహ్వానం మేరకు దర్శించుకోవడం జరిగింది. ఆలయ అర్చకులు మెట్టు సాయి కుమార్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అర్చకులు నిర్వ హించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని ఆలయ చరిత్రను అడిగి తెలుసుకోవడం జరిగింది. మెట్టు సాయికుమార్ మాట్లా డుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ రంగనాయక స్వామి ఆలయం రంగనాయక స్వామి సముద్రం ఎంతో సుందరంగా ఉందని ప్రభుత్వం నుంచి దేవాలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, టిపిసిసి బిసి విభాగం ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపూర్ మండల గ్రామ సర్పంచ్ మద్దిలేటి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరంగాపూర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీరంగాపూర్ మండల మత్స్యకారుల సంఘం సభ్యులు, మండలంలోని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పోలీసు అంటే భయం కాదు.. పోలీసు అంటే భరోసా

- డయల్ 100కు తక్షణమే స్పందించి వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసులు
- రోడ్డు పక్కన పడి ఉన్న అభాగ్యుడిని ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన పోలీసులు



బాధితుడిని ఆసుపత్రికి తరలిస్తున్న పోలీసులు

**వనపర్తి, డిసెంబరు27 ప్రభాతవార్త:** శనివారం జిల్లా కేంద్రంలోని ఎకో పార్క్ సమీపంలో రోడ్డు పక్కన ఎవరో గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడన్న సమాచారం డయల్ 100కు చేరగానే, క్షణాల్లోనే స్పందించింది ఖాకీ. సందేహం లేదు..ఆలస్యం లేదు.. లక్ష్యం ఒక్కటే – ప్రాణ రక్షణ సమాచారం అందిన 2 నిమిషాల్లోనే వనపర్తి రూరల్ పోలీస్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ అశోక్ హోంగార్డు మాలిక సంఘటన స్థలానికి చేరుకున్నారు. రోడ్డుపై నిస్సహాయంగా పడి ఉన్న ఆ వ్యక్తిని చూసిన క్షణంలోనే వారి మనసులు కదిలిపోయాయి. పేరు తెలియదు.. ఊరు తెలియదు.. కానీ ప్రాణం అమూల్యం. ఏ క్షణం వృథా కాకుండా వెంటనే అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి, పరిస్థితి తీవ్రతను అంచనా వేసి, ఆ వ్యక్తిని అత్యంత జాగ్రత్తగా వాహనంలో ఎక్కించారు. ప్రతి నిమిషం విలువైనదని తెలిసిన ఖాకీ చేతులు ప్రతి శ్వాసకు ప్రాధాన్యం ఇచ్చిన మానవ హృదయాలు – ఆసుపత్రికి చేరేవరకు వెనక్కి తగ్గలేదు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు తక్షణ చికిత్స ప్రారంభించడంతో ఆ వ్యక్తి పరిస్థితి మెరుగుపడింది. అక్కడ గెలిచింది కేవలం ఒక ప్రాణం మాత్రమే కాదు.. మనుషుల్లో నమ్మకం. ప్రజల స్పందన ఇదే నిజమైన పోలీస్ సేవ" ఈ ఘటనను చూసిన స్థానికులు, పాదచారులు, ఆసుపత్రి సిబ్బంది పోలీసుల తక్షణ స్పందనను చూసి హర్షం వ్యక్తం చేశారు. డయల్ 100కు కాల్ చేస్తే ఇంత వేగంగా స్పందిస్తారని ఊహించలేదు"ఈరోజు ఖాకీ వల్లే ఒక ప్రాణం నిలిచింది అంటూ పోలీసులను మనస్ఫూర్తిగా అభినందించారు. డయల్ 100 అనేది కేవలం ఒక నంబర్ కాదు. ప్రమాద వేళలో ఆశగా మారే స్పందన. పోలీస్ అంటే కేవలం విధి కాదు మానవత్వం. ఖాకీ అంటే భయం కాదు, భరోసా. ఈ హృదయాన్ని తాకిన ఘటనతో కానిస్టేబుల్ అశోక్ హోంగార్డు మాలిక చూపిన సేవాభావం క్లస్టర్ పోలీసు శాఖకు గర్వ కారణంగా నిలిచింది. రోడ్డు పక్కన పడి ఉన్న ఓ అభాగ్యుడికి రెండో జీవితం ఇచ్చింది ఖాకీ.

## మత్స్యకారుల అభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేస్తున్న గ్రామ సర్పంచ్

**వనపర్తి, డిసెంబరు27 ప్రభాతవార్త:** నూతనంగా తాడిపర్తి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన లోకా రెడ్డి ఆధ్వర్యంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి లోకా రెడ్డి మాట్లాడుతూ పెద్ద సామాజికవర్గమైన ముదిరాజ్ మత్స్యకారుల, అభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చట్టం ద్వారా కార్పొరేషన్ స్థాపించి మత్స్యకారులకు ఋణాలు, సామగ్రి సరఫరా, మార్కెటింగ్ సహాయం లాంటి అనేక సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేశి రామచంద్రయ్య, జిల్లా మత్స్య సహకార సంఘం గౌరవ సలహాదారులు, జిల్లా చీఫ్ ప్రమోటర్ పుట్ట బాలరాజు , అదేవిధంగా గ్రామ పెద్దలు రామకృష్ణ, పలువురి నాయకులు పుట్టపాకుల శంకర్, ఉందే కోటి చంద్రయ్య, పుట్టపాకల చిన్నయ్య, పుట్టపాకుల రాములు పాల్గొన్నారు.

## పేట ఇన్‌చార్జి కలెక్టర్‌గా ప్రతీక్ జైన్ నియామకం



**నారాయణ పేట, డిసెంబరు 27 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా ఇంచార్జి ఎఫ్ఏసి కలెక్టర్‌గా ప్రతీక్ జైన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఈ నెల 17 నుంచి వచ్చే నెల 2026 జనవరి 11 వరకు లాంగ్ లీవ్‌లో ఉండనున్న నేపథ్యంలో, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు అప్పగిస్తూ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు 27 నుంచి వచ్చే నెలజనవరి 11 వరకు ప్రతీక్ జైన్ నారాయణపేట జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



ఇందిరమ్మ చీరలు అందజేస్తున్న సర్పంచ్

**మద్దూరు, డిసెంబరు 27 ప్రభాతవార్త :** మద్దూరు మండల పరిధిలోని మోమినపూర్ గ్రామసర్పంచు గుళ్ళ శ్రీదేవి రవికుమార్, ఖాజీపూర్ గ్రామ సర్పంచు యం.సాయప్ప ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోమినాపూర్ గ్రామ కార్యదర్శి బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం బాబు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చంద్రప్ప, ఉపసర్పంచులు గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### వనపర్తి జిల్లా దివ్యాంగుల టౌన్ అధ్యక్షుడు మధిర శ్రీశైలం

**పెద్దమందడి, డిసెంబరు 27 ప్రభాతవార్త :** ఈనెల 29వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలో జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వనపర్తి జిల్లా దివ్యాంగుల టౌన్ అధ్యక్షులు మదిర శ్రీశైలం ఒక ప్రకటనలో తెలిపారు. 29వ తేదీన సోమవారంజిల్లా కేంద్రంలో దాచలక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10గం.లకుఅంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లాలోని అన్ని మండలాలలో ఉన్న దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొనిఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. అదేవిధంగా స్వచ్ఛంద సంస్థలు కూడా హాజరు కావాలని అన్నారు.

## హోలియా దాసరుల నూతన సర్పంచుల సన్మాన సమ్మేళనం



నూతన సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌లను సన్మానించిన దృశ్యం

**మక్తల్ టౌన్, డిసెంబరు 27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా హోలియ దాసరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా పద్మశ్రీ అవార్డు గ్రహీత నారాకొండయ్య, రాష్ట్ర కోశాధికారి రెండ్ల శంకర్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు నారా రవి, పున్నమి రాములు, నారా నారాయణ, ఏ. రమేష్, డా. అంజన్న, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేకల పెంపకదారుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



గొర్రెలకు నట్టల నివారణ మందులు వేస్తున్న పశు వైద్యాధికారులు

**అలంపూర్ డిసెంబర్ 27, ప్రభాతవార్త:** పశువుల, గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తుందని జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి శివన్నా టనందస్వామి అన్నారు. శనివారం పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం అలంపూర్, ఇమాంపురంలో పశు వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది. ఇదే కార్యక్రమం లో 15 మంది కాపర్ల కు చెందిన గొర్రెలు 4652, మేకలు 370 మొత్తం 5022 జీవాలకు నట్టలు నివారణ మందులు తాగించారు. కాపర్లు ఆర్థిక నష్టం కు గురి కాకుండా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మందులు తాగించుకుంటే జీవాలు ఆరోగ్యంగా ఉంటాయాన్నారు. జీవాలు త్వరగాఎదిగి, మాంసం దిగుబడి పెరిగిలాభం వస్తుందని తెలిపారు. ఏ. డి. వెంకట నారాయణ, డాక్టర్. శంకరయా పాల్గొన్నారు.

## సర్పంచులకు సన్మానం

**లింగాల, డిసెంబరు 27 ప్రభాతవార్త:** లింగాల మండలంలోని మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన అప్పాయిపల్లి సర్పంచ్ విజయకృష్ణ, లింగాల సర్పంచ్ పూజరి ఈశ్వరమ్మ వెంకటయ్య, సీనియర్ నాయకులు కాశీనాథంను యూత్ కాంగ్రెస్ నేషనల్ సెక్రెటరీ డా. శ్రీనివాస్ రాథోడ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



అప్పాయిపల్లిలో సర్పంచ్ విజయ్ కృష్ణను శాలువాతో సత్కరిస్తున్న యూత్ కాంగ్రెస్ నేషనల్ సెక్రెటరీ శ్రీనివాస్ రాథోడ్

# తెలంగాణ నీటి వాటాపై స్పష్టత లేని రేవంత్ సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

పనులు ఎందుకు జరగలేదని నిలదీశారు. నారాయణపేట-కొండగల్ స్కీంకు రూ.1000 కోట్లు, మెగా రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వెయ్యి కోట్లు అడ్వాన్స్ ఇచ్చారని చరిత్రలో ఎక్కడ కూడా పనులు కాకముందే నిధులు కేటాయించిన దాఖలాలు లేవని ఆమె విమర్శించారు. నారాయణపేట-కొండగల్ ప్రాజెక్టులో భూసేకరణ మాత్రమే జరుగుతోందని ఆమె విమర్శించారు. ఇది కరప్షన్, డైవర్షన్ పాలిటిక్స్ అని రేవంత్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో ఎల్లూరు ఓపెన్ పంప్ హౌస్‌ను అండర్‌గ్రౌండ్ పంప్ హౌస్‌గా మార్చారనిదీని ద్వారా ఆ సమీపంలోని కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన నాలుగు అయిదవ మోటార్లు ధ్వంసమై నేటికి వినియోగంలోకి రాలేదని దీనికి కారణం మాజీ మంత్రి హరీష్ రావు అని ఆమె విమర్శించారు. అప్పటి ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు కాంట్రాక్టర్‌తోకుమ్మక్కయ్యారని విమర్శించారు. ప్రస్తుతం కల్వకుర్తి పథకంలో కేవలం 3 మోటార్లు మాత్రమే పనిచేస్తున్నాయని తెలిపారు.

**900 ఎకరాలు రైతులకు తిరిగి ఇవ్వాలి:** వట్టెం రిజర్వాయర్‌లో నల్లమట్టి కోసం తీసుకున్న 900 ఎకరాలు రైతులకు తిరిగి ఇవ్వాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న రిజర్వాయర్లకునల్ల మట్టిని సేకరించడానికి స్వయంగాగత ప్రభుత్వం తొమ్మిది వందల ఎకరాలను సేకరించి కాంట్రాక్టర్లకు అందించడం జరిగిందన్నారు. ఆయా కాంట్రాక్టర్లు భూసేకరణ ద్వారా ఇచ్చిన 900 ఎకరాలలో నల్లమట్టిని తీయకుండా సమీపంలోని చెరువులలోని నల్ల మట్టిని ఉపయోగించారు తప్పఆ భూములలో మట్టిని తీయలేదని ఆమె విమర్శించారు. ఆయా కాంట్రాక్టర్లు అట్టి భూమిలో తోటలు పెట్టి గేట్లు పెట్టుకొని ఫామ్ హౌస్ లాగా వినియోగించుకుంటున్నారని తీవ్ర విమర్శలు చేశారు. మట్టి తీయని భూములను గుర్తించి వెంటనే రైతులకు తిరిగి ఇవ్వాలని అందుకోసంజాగృతి మరోఉద్యమానికి తెరలే పని ఉందని ఆమె హెచ్చరించారు. నాగర్‌కర్నూల్, కల్వకుర్తి,కొల్లాపూర్ ప్రాంతాలకు సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులలో భూములు కోల్పోయి సాగునీరు కూడా అందకుండా పోయిందని ఆమె విమర్శించారు. మెడికల్ కాలేజీ కోసం భూములు ఇచ్చిన దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సాగునీటి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందని తీవ్రంగా విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి గత



వట్టెం రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న కల్వకుంట్ల కవిత

ప్రభుత్వం 90 టీఎంసీల నీటిని కేటాయిస్తే ఇటీవల రేవంత్ రెడ్డి సర్కార్ కేంద్రానికి పాలమూరు రంగారెడ్డి కి 45 టీఎంసీలు సరిపోతుందని లేఖ రాయడం తెలంగాణ హక్కులను కాలరాయడమేనని ఆమె అన్నారు.

**సీఎం సొంత జిల్లా పై దృష్టి పెట్టాలి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా అయిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కవిత సూచించారు. పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడమే కాకుండా 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని వనరులను కాపాడాలని ఇసుక మాఫియాను అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఇసుక మాఫియా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోలను పెట్టుకొని ఇసుకను తోడుతున్నారని ఆమె ఆరోపించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని క్వార్ట్జ్ నిలువలు ఇతర ఖనిజాలను కాపాడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి పై ఉందన్నారు.

**ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు జీవనాధారం జూరాల:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు జీవన ఆధారం జూరాల ప్రాజెక్టు అని కవిత అన్నారు. ఈ ప్రాజెక్టు నుండి నీటిని వినియోగించుకొని కొడంగల్ తదితర ప్రాంతాలకు సాగునీరు అందించాలని ఆమె సూచించారు. ఒక భారీ రిజర్వాయర్ నిర్మించి నీటిని నిల్వ ఉంచడంద్వారా కృష్ణా నదిలో నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే అవకాశాలు ఉన్నాయని ఆమె అన్నారు. జూరాల నీటిని మన వాటాకు అనుగుణంగా వినియోగించుకోకపోతే అది ఆంధ్రకే లాభం తప్ప తెలంగాణ సమాజానికి తీవ్ర నష్టమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జూరాల నుంచి నీటిని వినియోగించుకోకుండా భీమానుండి నీటిని వినియోగించుకోవడానికి నారాయణపేట కొడంగల్ ఇంటెక్ ప్రాజెక్టును డిజైన్ చేయడం పట్ల ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. కర్ణాటక ప్రభుత్వం అలమట్టి ఎత్తును పెంచుతున్న తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.రెండురాష్ట్రాలలోకాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉండిఒక ప్రాంతానికేలబ్ధి చేకూర్చేవిధంగా వ్యవహరించడం తగదన్నారు.

**నాగర్‌కర్నూల్‌కు రైల్వే లైన్ కోసం కృషి చేయాలి:** నాగర్‌కర్నూల్‌కు ఇప్పటివరకు రైల్వే లైన్ రాకపోవడం దురదృష్టకరమని కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత ఎంపీ చొరవ తీసుకొని రైల్వే లైన్ తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.అమ్రాబాద్‌లోని చెంచుగూడాలకు ఇప్పటికీ అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**అన్ని కులాలు మతాలకు సమాన అవకాశాలు కల్పించాలి:** రాష్ట్రంలోని అన్ని కులాలు మతాలకు సమాన అవకాశాలు కల్పించాలని జాగృతి అధ్యక్షురాలు కలవకుండా కవిత అన్నారు. సమాజంలో అధిక జనాభా కలిగిన కులాలు, మతాలుఉన్నాయని వారందరికీ అవకాశాలుకల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై రాజకీయ పార్టీలపై ఉందన్నారు. ముఖ్యంగా ముస్లిం సమాజానికి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆమె ఆరోపించారు.విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో ముస్లిం సమాజానికి అవకాశాలు దక్కడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని కులాలకు సమాన అభివృద్ధిజరగాలన్నదే తెలంగాణ జాగృతిలక్ష్యమన్నారు. సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ జాగృతి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలంగాణజాగృతి జనంబాటలో భాగంగా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలను పర్యటించి ఆయా ప్రాంతాల సమస్యలను తెలుసుకో వడమే లక్ష్యంగా ఈబాట కార్యక్రమమని ఆమె అన్నారు. విద్య,ఉపాధి, వైద్యం ఆరోగ్యం, వనరుల వినియోగం సాగునీటి వినియోగం ప్రాజెక్టుల సందర్శన వంటి కార్యక్రమాలతో సమస్యలనుతెలుసుకొని ప్రభుత్వాలను మేలు కొల్పడానికి తెలంగాణ జాగృతి జనం బాట పట్టిందని ఆమె అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో రెండు రోజులపాటు పర్యటించి ఈ ప్రాంతంలోని ప్రాజెక్టులు అభివృద్ధి చేయడానికి ఉన్నఅవకాశాలు ఇప్పటివరకుఈ ప్రాంతానికి జరిగిన అన్యాయాలను వెలుగులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని ఆమె అన్నారు. అనంతరం జిల్లా జనరల్ ఆసుపత్రిని సందర్శించి రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆమెతోపాటు జాగృతి నాయకులు ఉన్నారు.

## వట్టెం రిజర్వాయర్ పరిశీలించిన కల్వకుంట్ల కవిత

**బిజినపల్లి, డిసెంబరు 27 ప్రభాతవార్త:** జాగృతి జనం బాటలో కార్యక్రమంలో భాగంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని వట్టెం రిజర్వాయర్, పంప్ హౌస్ ను జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరిశీలించారు. జనం బాటలో భాగంగా రిజర్వాయర్ ను పరిశీలించి పనుల తీరును స్థానికులు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా నేటికీ ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయని విమర్శించారు. పాలమూరు బిడ్డగా చెప్పుకునే రేవంత్ రెడ్డి రిజర్వాయర్ల నిర్మాణంలో నిరక్ష్యం తగదని జిల్లాకు రావలసిన నీటి వాటాను పూర్తిస్థాయిలో తీసుకొని వలసలను ఆపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాలమూరు జిల్లాలో 308 కి. మీ కృ ష్ణా నది పారుతుంటే ఈ ప్రాంతంలో సాగునీరు అందించే పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాల్సిన అవసరంఎంతైనా ఉందన్నారు. వరద నీటి పేరుతో ఆంధ్ర వారు నీటి దోపిడీ చేస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదని, హక్కుగా రావాల్సిన నీటి వాటాను తీసుకొని ముందుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## అమరచింత మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ నాయకులు విచారణ జరపాలి

### టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మరేడి నరేష్ రెడ్డి

**అమరచింత డిసెంబర్ 27, ప్రభాతవార్త:** అమరచింత మున్సిపాలిటీలో 9 కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు అవస్తవమని కాంగ్రెస్ నాయకులకు దమ్మొంటే విచారణ జరపాలని టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, మరేడి నరేష్ రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అక్కల నర్సింలుగౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్ కాంగ్రెస్ నాయకులకు సవాల్‌విసిరారు. శనివారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అమరచింత మున్సిపాలిటీలో 9 కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు నిజం లేదని మున్సిపాలిటీకి ఎస్ డి ఎఫ్ నిధులు ఐదు కోట్లు తో పట్టణంలో సీసీ రోడ్లు వేశామని 9కోట్ల అవినీతిఎలాజరిగిందని వారు వారు ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయములో డ్రైనేజీలు, సీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేసిన గణిత బిఆర్ఎస్ పార్టీకి దక్కిందని వారు అన్నారు.టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి గ్రామాలలో సర్పంచులను ప్రజలు గెలిపించారని వారు అన్నారు. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మత్స్యకారుల ఆర్థిక ఎదుగుదల కోసం1 కోటి80 పంపిణీ చేశామని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రిగా ఉన్న వాకిటి శ్రీహరిఎన్ని చేపలు పంపిణీ చేశారనివారు ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిపై దృష్టి సారించకుండా పర్సంటేజ్ లకు, అవినీతికి పాల్పడుతున్నారని కాంగ్రెస్‌నాయకులు చేస్తున్న అవినీతిపై త్వరలో బయటపెడతామని వారు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి, రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అబ్రహం, మాజీ కౌన్సిలర్ లెనిన్, చిన్న బాలరాజు, తెలుగు రమేష్,షంషీర్, కేజీ జయసింహారెడ్డి, నరసింహారెడ్డి, క్యామ సుజంధర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**వెల్దండ, డిసెంబరు 27 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన మో క్షాల జంగయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి, సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్ మృతునికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు వాణి పురుషోత్తం చారి, వెంకటేశు, వెంకటయ్య, రామకృష్ణ, పాండు తో పాటు తదితరులు ఉన్నారు.

## నన్ను కాల్చొద్దు భూమి తల్లి ఆవేదన



వరిపొలాల్లో వరి కొయ్యలను కాల్చివేస్తున్న దృశ్యం

**శ్రీరంగాపూర్, డిసెంబరు 27 ప్రభాతవార్త :** ప్రస్తుతం రైతులు వరి కోతలు ముగించుకొని తర్వాత పంటకు నారు పోసుకోవడానికి తయారవుతున్న క్రమంలో ఇప్పుడున్న వరి కొయ్యలను, వరిగడ్డిని మొత్తం కాల్చివేస్తున్నారు. ఈ విధంగా చేయడం వల్ల భూమిలో ఉండే భూమిని సారవంతం చేసే సూక్ష్మ జీవులు, బ్యాక్టీరియాలు అన్నీ కూడా చనిపోవడం జరుగుతుంది. సేంద్రీయ కార్బన్ కూడా తగ్గిపోతుంది. భూమిని సారవంతం చేయడం కోసం ఎన్ని ఎరువులు వాడినా వృథా అవుతుంది తప్ప లాభమేమి ఉండదు. సేంద్రియ కర్బనం వల్ల మొక్క ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ఏపుగా పెరగడానికి ఉపయోగపడుతుంది కలియ దున్నడం వలన అది త్వరగా కుళ్లిపోయి భూమి సారం పెంచడం జరుగుతుంది. రైతులకు వరిమళ్లను కాల్చడం వల్ల కలిగే నష్టాలను, వరిమళ్లను కలియ దున్నడం వలన కలిగే లాభాలను వివరించడం కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## జీఓ నెం.252తో 10 వేల అక్రిడిటేషన్లకు కోత

**నారాయణ పేట, డిసెంబరు27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం గేట్ దగ్గర ధర్నా చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన జీఓ నెం.252 జర్నలిస్టుల హక్కులకు విఘాతం కలిగించేదిగా ఉందని టియూడబ్ల్యూజే హెచ్-143 నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఓ 252 అమలుతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10 వేల మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. టియూడబ్ల్యూజే హెచ్-143 రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గతంలో అమలులో ఉన్న జీఓ నెం.239 ప్రకారం బిగ్ పేపర్లకు ఎక్కువ సంఖ్యలో అక్రిడిటేషన్లు ఉండగా, నూతన జీఓతో వాటిని గణనీయంగా తగ్గించడం అన్యాయమన్నారు. మీడియా పత్రికలు, శాటిలైట్ ఛానళ్లు, కేబుల్ ఛానళ్లకు కూడా భారీ కోతలు విధించారని తెలిపారు. నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు అక్రిడిటేషన్లు పూర్తిగా తొలగించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. జనాభా ఎంత ఉన్నా మండలానికి ఒక్క అక్రిడిటేషన్ మాత్రమే ఇవ్వడం వల్ల అనేక మంది జర్నలిస్టులు నష్టపోతారని పేర్కొన్నారు. డెస్క్ జర్నలిస్టులు, ఫీల్డ్ జర్నలిస్టుల మధ్య మీడియా కార్డు పేరిట విభజన తీసుకురావడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన జర్నలిజాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల హక్కులు, ఉపాధి, గౌరవాన్ని పరిరక్షించేలా జీఓ 252ను వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే టెంజు జిల్లా అధ్యక్షులు అవుటి రాజశేఖర్, టియూడబ్ల్యూజే హెచ్-143 జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు హర్షద్ ఫైజల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడిగె అనంతరామ్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న టియూడబ్ల్యూజే హెచ్-143 నేతలు

## ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ఫొటో లేకపోవడం సిగ్గుచేటు

### బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి, డిసెంబరు27 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్ర సీఎం ఫొటో లేకవడం సిగ్గుచేటని, ఇది అధికారుల నిరక్ష్యానికి తార్కాణమని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 20 రోజులుగా అధికారులు రైతుల నుంచి ధాన్యం కొనకపోవడంతో అటు జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు, పెబ్బేరు సింగిల్ విండో ఆఫీసుల వద్దకు శనివారం వెళ్లి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంలో ఆఫీసులో కనీసం సీఎం ఫొటో కూడా పెట్టలేదని అక్కడి సిబ్బందిని నిలదీశారు. అదేవిధంగా శ్రీరంగాపూర్ మండలం నాగరాల, పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామాల్లో రైతులను కలిశారు. 20 రోజులైనా ధాన్యం కొనడం లేదని రైతులు రాచాల దృష్టికి తీసుకురాగా ఆయన జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడగా నిరక్ష్య సమాధానాలు చెప్పినట్లు తెలిపారు. ప్రభుత్వం దృష్టికి ఈ విషయం తీసుకెళ్లామని అధికారికి చెబితే సీఎం అయితే భయపడాలా అనే సమాధానాలు చెప్పారని, రైతులు తమ ధాన్యంలో మట్టి వస్తుందో లేదో మిల్లుల వద్దకు తీసుకెళ్లి చూపిస్తే అక్కడి మిల్లర్లు కొనవచ్చు అని చెబితేనే కొంటామని సమాధానం ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రైతుల వద్ద ధాన్యం కొనాలని, అలాగే గవర్నమెంటు ఆఫీసుల్లో సీఎం ఫొటో పెట్టేలా చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. లేనిపక్షంలో సమస్య పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకే వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, అస్కని రమేష్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న రాచాల

## 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాముల నిర్మాణానికి స్థల పరిశీలన



గోదాము నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న నాయకులు

**నారాయణపేట, డిసెంబరు 27 ప్రభాతవార్త:** పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి సహకారంతో జిల్లా డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి కృషితో నాబార్డ్ సహకారంతో పేట రైతుల పంటల నిల్వ కోసం తక్కువ సమయంలోనే 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో రెండు గోదాములను నిర్మించనున్నట్లు ఏఎంసీ ఛైర్మన్ రాంపురం శివారెడ్డి తెలిపారు పేట-దామరగిద్ద మండలంలో ఒక గోదాం, ధన్వాడ-మరికల్ మండలంలో మరో గోదాం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు. నారాయణపేట కొండారెడ్డిపల్లి చెరువు సమీపంలో 10 ఎకరాలు, ధన్వాడ మండలం కృష్ణాపురం సమీపంలో మరో 10 ఎకరాల స్థలాన్ని పరిశీలించి ఎంపిక చేసినట్లు తెలిపారు. రైతులు పండించిన ధాన్యం పప్పుధాన్యాలు, కొన్నగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు ఈ గోదాములు ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవ రెడ్డి, నారాయణపేట, ధన్వాడ తహసీల్దార్ సత్యనాథ్ గౌడ్, ఏఈవో మార్కెట్ డైరెక్టర్ శరవణ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు టై, బెల్టులు అందజేసిన ఎన్నారై

**పెద్దమందడి, డిసెంబరు 27 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దిగట్ల మోజర్ల యందు టై, బెల్టు, బ్యాడ్జి, షూస్ అండ్ సాక్స్ ఎన్ఆర్ఐ సాయి కృష్ణ గౌడ్ శనివారం అందజేశారు. పేద విద్యార్థులకు సేవా కార్యక్రమాలు అందించే మంచి ఉద్దేశంతో మద్దిగట్ల గ్రామానికి చెందిన ఎన్నారై శ్రీ సాయి కృష్ణ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు శ్రీ విజయ్ గౌడ్ నాగలక్ష్మి దంపతులు ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలలకు సంబంధించిన అందరి విద్యార్థులకు ఒకటి నుండి పది తరగతులకు సంబంధించిన విద్యార్థులకు టై , బెల్టు, బ్యాడ్జి షూస్ అండ్ సాక్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్.వరప్రసాదరావు మాట్లాడుతూ సాయి కృష్ణ గౌడ్ సేవా కార్యక్రమానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. మద్దిగట్ల సర్పంచ్ రాములు యాదవ్ మాట్లాడుతూ రెండు పాఠశాలలకు వితరణ చేయడం గొప్ప విషయమని తాను కూడా పదవ తరగతి చదివే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తానని తెలియజేయడం జరిగింది. అమ్మ పల్లె సర్పంచ్ మాధవి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ విదేశాలలో ఉండి కూడా తమ ఊరి పైన గల ప్రేమ చే విద్యార్థులకు సాయం అందించడం గొప్ప విషయమని తెలియజేశారు. మాజీ ఎంపీటీసీలు రామచంద్రయ్యగౌడ్,సత్య రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎటువంటి సాయం అందించాలన్న తప్పకుండా అందరం కలిసికట్టుగా ముందుంటామని తెలియజేశారు. వితరణ దాత విజయ్ గౌడ్,నాగలక్ష్మి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఏమి అవసరం ఏర్పడిన తెలియజేసిన వెంటనే స్పందిస్తామని తెలియజేశారు. మండల విద్యాధికారి మంజులత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు మరియు పేద విద్యార్థులకు ప్రతి గ్రామంలోని పెద్దలందరూ ముందుకు రావాలని తద్వారా వారి భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దడానికి వీలవుతుందన్నారు.పోలీసు అధికారులు శివకుమార్ సిద్ధాంతి శ్రీనివాసులు మాట్లాడుతూ క్రమశిక్షణతో జీవితాన్ని మంచిగా చేసుకోవాలని విద్యార్థులకు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించడం జరిగింది. అతిథులందరూ కార్యక్రమాలు చాలా బాగున్నాయని విద్యార్థులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పి.వెంకటస్వామి, గద్వాల కృష్ణయ్య, ఏ.భగవంతు, వాణిప్రభ, పుల్లయ్య, మధుసూదన్, ఏ.వెంకటస్వామి, శ్రీనివాసులు, కృష్ణవేణి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందము రమేష్, విష్ణు గ్రామ యువకులు గోవర్ధన్ గౌడ్, విజయ్ గౌడు, జల్లి నరసింహ, వివేకానంద యూత్ మద్ది గట్ల, మోజర్ల, అమ్మపల్లె గ్రామ పెద్దలు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



విద్యార్థులకు టై, బెల్టులు అందజేస్తున్న ఎన్నారై

## కక్షిదారులకు సత్వర న్యాయం అందాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ప్రజలు జిల్లా ప్రజలు అని ఆమె అన్నారు. శ్రమ పడే మనస్తత్వం ఉన్నవారు నాయకత్వంలో ముందు వరుసలో ఉన్న జిల్లా అని పేర్కొన్నారు. 1833 లో నిర్మాణం చేసుకున్న ప్రస్తుత భవనం 1951 లో జిల్లా కోర్టుగా ఏర్పడినట్లు తెలిపారు. మౌలిక వసతుల కల్పనతో ఒక విశ్వాసం, ధైర్యం వస్తుందిఅన్నారు.సాంకేతిక ప్రగతిని ఎంత వరకు ఉపయోగించుకోవాలో అంత వరకే ఉపయోగించుకోవాలని అన్నారు.కృత్రిమ మేధ ఏ ఐ .టూల్ గానే ఉపయోగించాలి సమాధానంకు కాదని అన్నారు.జస్టిస్ నంది కొండ నర్సింగరావు మాట్లాడుతూ కేసులు పెరగడం కక్షిదారులు పెరిగారని, కోర్టులు పెరగడం,వసతులు తగ్గడం,ఇరుకు గదులలో పని చేయడం జరుగుతుందని అన్నారు. న్యాయ కార్యదర్శిగా బిల్డింగ్ కమిటీ సభ్యునిగా కోర్టు నూతన భవనానికి 10 ఎకరాల 5గుంటల స్థలం కేటాయించడం జరిగిందని అన్నారు.నేడు శంకుస్థాపన కు రావడం సంతోషం కలిగిందని అన్నారు..ఆర్ బి శాఖ ద్వారా భవనం త్వరగా నిర్మాణం అయ్యేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అన్నారు.సమావేశంలో ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎన్.ప్రేమలత, జిల్లాకలెక్టర్ విజయేందిరబోయి, ఎస్.పి.డి.జానకి, అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహ శర్మ, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ భుజంగ రావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మహబూబ్ నగర్ బార్ అసోసియేషన్ ఛైర్మన్ అనంత రెడ్డి, ప్రధాన కార్య దర్శి శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు కావాల్సిన అవసరాలను ప్రభుత్వం తీరుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా మహిళలకు ఉచిత బస్సు, రైతులకు రుణమాఫీ, మరియు వివిధపథకాలను ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బాగేలు, రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు దీపక్ బాజీ, సీఎల్పీ నాయకుడు చరనస్ మహంత్ తదితరులు ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిర్విరామ కృషి చేస్తున్న డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఏఐసీసీ సెక్రటరీ సచిన్ పైలెట్ నాయకత్వంలోకాంగ్రెస్ పార్టీ బలోపేతానికై ఏర్పాటుచేసిన వ్యూహాత్మక సమావేశంలో పాల్గొన్న ఏఐసిసి కార్యదర్శి ఛత్తీస్గఢ్ రాష్ట్ర ఇన్చార్జి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ ఈ కార్యక్రమంలో డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ గారితో పాటు చత్తీస్‌గఢ్ మాజీ ముఖ్య మంత్రి భూపేష్ భగెల్ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు దీపక్ బాజీ ,సీఎల్పీ నాయకుడు చరణ్దాస్ మహంత్, తదితరులు ఉన్నారు.

## సామాజిక న్యాయమే కాంగ్రెస్ ఎజెండా

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చే నిబంధనలకు లోబడి పని చేయాలన్నారు. అధిష్టానం ఏది చెప్పిన రాజ్యాంగబద్ధంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, బీసీ ,మైనార్టీ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుంది తప్ప స్వలాభాల కోసం పనిచేయదు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి వర్గ పోరు లేదని పనిచేసే వాళ్ళందరూ కాంగ్రెస్ కుటుంబ సభ్యులేనని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ నందిమల్ల యాదయ్య, పీసీసీ డేలిగేట్ శంకర్ ప్రసాద్ , మహిళా జిల్లా అధ్యక్షురాలు శ్రీలత, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షులు రాజేందర్ ప్రసాద్ యాదవ్, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మీ, జిల్లా కాంగ్రెస్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి, పసుపుల తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కదిరే రాములు, మాజీ కౌన్సిలర్ బ్రహ్మాచారీ, బి. కృష్ణ, కోళ్ల వెంకటేష్ , ఎండి బాబా, దివాకర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గణేష్, ఎన్ఎస్‌యుఐ రోహిత్, మాజీ యూత్ కాంగ్రెస్ నాయకులు జయకర్, నూతన సర్పంచులు త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## నేను పెన్షనర్ బిడ్డనే.. ఎమ్మెల్యే బండ్ల భావోద్వేగం




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన రెడ్డి

**గద్వాల, డిసెంబర్27, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డులో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 43వ జాతీయ పెన్షనర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.తనతండ్రి కూడా పెన్షనర్అని పేర్కొన్న ఎమ్మెల్యే, పెన్షనర్లకు తాను కుటుంబ సభ్యుడినేనని భావోద్వేగంగా చెప్పారు. విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి పూర్తి సహకారం అంది స్తానని హామీ ఇచ్చారు.హెల్త్ కార్డుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, కర్నూలు-రాయచూరు ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి



ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

**నారాయణపేట, డిసెంబరు 27ప్రభాతవార్త :** ఆశా వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న లెప్రసీ సర్వే డబ్బులు విడుదల చేసిన తర్వాతనే సర్వే నిర్వహిస్తామని సీఐటీయూ నేతలు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు మున్సిపల్ పార్క్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగోవిందరాజ్,బండమీది బాల్‌రాములు,ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి అనురాధమాట్లాడారు. నేటికీ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఆశాలకు కనీస వేతనం చెల్లించడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించకపోవడంతో పని భారం పెరిగి ఆర్థిక ఇబ్బందులుఎదురవుతున్నాయని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోప్రకారంఆశాలకురూ.18,000 కనీసవేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, స్థానిక ఎన్నికల డ్యూటీలకు సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు.పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వైద్యాధికారులకు అందజేశారు.

## కాలనీలలోని సీసీ రోడ్ల ఏర్పాటుకు పరిశీలన

**వెల్దండ, డిసెంబరు 27 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీలలో గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలోకాలనీలలో అవసరమగు సిసిరోడ్డు నిర్మాణ నికి అవసరమగు అంచనాను ఏఈ సురేందర్ రెడ్డి పరిశీలించి ఎస్టిమేట్ తయారు చేశారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన సిసి రోడ్లు,అండర్ డ్రైనేజీ నిర్మాణ ఎస్టిమేట్ తయారుచేసి ప్రభుత్వానికి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వాణి పురుషోత్తం చారి,నాయకులు పుల్లయ్య, అన్నపు వెంకటేష్, కృపానందం,బొక్కల శ్రీనివాస్,సుధాకర్, అంజి, శివ తోపాటు తదితరులున్నారు.